ఈనాడు
epaper.eenadu.net

సందీప్, శ్రీకాంత్, అజయ్, ఆశిష్ పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** రామగిరి మండలం పన్నూరులోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రక్తదానం చేసి విద్యార్థుల్లో చైతన్యం నింపారు. కళాశాలకు చెందిన 102 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ధ్రువీకరణ పత్రాలు అందించారు. వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ కావేటి రాజగోపాల్‌రెడ్డి, డిస్పెన్సరీ ఇన్‌ఛార్జి రమేశ్ పాల్గొన్నారు.

Date : 25/09/2025 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

సూర్య
www.suryaa.com
25 Sep 2025 - Page 12

# రక్త దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుంది

**- ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రక్త దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుందని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిభిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ప్రారంభించారు. స్వయంగా రక్తాన్ని దానం చేసి విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుందన్నారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. క్యాంపులో 102 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. వీరికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లు అందజేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ రెడ్డి, డిస్పెన్సరీ ఇంచార్జి బి.రమేష్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి

# రక్తదానం.. ప్రాణదానం

రామగిరి: రక్తదానం ప్రాణదానంతో సమానమని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా.బులుసు విష్ణు వర్ధన్ అన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో బుధవారం జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్వయంగా రక్తదానం చేసి విద్యార్థులో స్ఫూర్తి నింపారు. శిబిరంలో 102 మంది విద్యార్థులు రక్తదానం చేయగా వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉద య్‌కుమార్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజ్‌గోపాల్‌రెడ్డి, డిస్పెన్సరీ ఇన్‌చార్జి రమేశ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

25/09/2025 | Peddapalli | Page : 3
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

## జేఎన్టీయూలో రక్తదానం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

రామగిరి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ శిబిరాన్ని ప్రారంభించారు. 102 మంది విద్యార్థులు రక్తదానం చేయగా వారికి సర్టిఫికేట్‌లను అందజేశారు. వైస్ ప్రిన్స్‌పాల్ ఉదయ్‌కుమార్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్‌రెడ్డి, డిస్పెన్సరీ ఇంచార్జి రమేశ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో హాకథాన్ బ్రోచర్ ఆవిష్కరణ

సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్మార్ట్ ఇండియా హాకథాన్ నిర్వహిస్తున్నారు. బుధవారం జేఎన్టీయూలో కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 25న కళాశాలలో హాకథాన్ జరుగుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, కో-ఆర్డినేటర్ నరహరి, పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, పిడి కృష్ణారెడ్డి, ఆర్గనైజర్స్ వంశీకృష్ణ, సాయిదీక్షిత్, శివకృష్ణ, రవికాంత్, దేవేంద్రచారి పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# జెఎన్‌టియులో రక్తదాన శిబిరం



**మన తెలంగాణ/రామగిరి :** మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్స్‌పాల్ బి విష్ణువర్ధన్ ప్రారంభించారు. స్వయంగా రక్తాన్ని దానం చేసి విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం వల్ల మరొకరి ప్రాణం నిలబడుతుందన్నారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. క్యాంపులో 102 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. వీరికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లు అందజేసింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ ఎం ఉదయ్‌కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్‌రెడ్డి, డిస్పెన్సరీ ఇంచార్జి బి రమేష్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.